# 7. విద్యా హక్కు చట్టం - 2009 (Right to Education Act - 2009)



**ఆశించిన ఫలితం :**

- బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండటం
- చదువు కోవడం వలన ప్రశ్నించే తత్వం, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వస్తాయి
- చదువుకోవడం వలన కలిగే లాభాలను తెలుసుకుంటారు.
- చదువుకున్నవారికి, చదువుకోని వారికి తేడా తెలుసుకుంటారు


విద్యా హక్కు చట్టం

**అంశం: 1 :** చదువుకోవడం వలన కలిగే లాభాలపై అవగాహన

**ఆశించిన ఫలితం :** చదుకున్న వారికి చదువు రాని వారికి ఉన్న తేడాను తెలుసుకొని చదువు వల్ల లాభాలు తెలుసుకుంటారు.

**పద్ధతి :** చర్చ

ఉదా: బండిలో తైలం (పెట్రోల్) లేనిదే నడుస్తుందా అని అడిగి సమాధానం రాబట్టాలి, స్టవ్ లో కిరోసిన్ లేనిదే స్టవ్ వెలిగిస్తామా అని, డిజిల్ ఇంజన్ మోటార్ లో డిజిల్ లేనిదే నీళ్ళు పోస్తాయా అని, కరెంట్ లేనిదే బల్బ్ వెలుగుతదా అని వారిలో ఒక ఆలోచనను కల్గించి అదే క్రమంలో బాల బాలికల విద్య ప్రాముఖ్యాన్ని/ అవసరాన్ని వివరించాలి.

అదే విధంగా చదువు లేక పోవడం వలన సబ్యులు ఇబ్బంది పడిన కొన్ని అనుభవాలను అడిగి చర్చించాలి.

ఉదా: డబ్బులు మోసపోయిన సంధర్భాలు, ఊర్లకు పోయేటప్పుడు పడ్డ ఇబ్బందులు, బ్యాంక్‌లో ఉన్న ఇబ్బందులు మొ....

# Literacy rate of Male vs Female

| District | Males | Females | Literacy Rate Males | Literacy Rate Females |
|---|---|---|---|---|
| JOGULAMBA | 159704 | 102751 | 60.05 | 39.48 |
| KHAMMAM | 462275 | 370045 | 73.69 | 58.31 |
| MAHABUBABAD | 229809 | 166389 | 66.52 | 47.81 |
| WANAPARTHY | 168792 | 112539 | 65.73 | 45.27 |

# Salient features of RTE Act

- Free and Compulsory education for all (6-14)
- Article 21 (A) of constitution of India (135 countries made, education fundamental right of every child)
- Special provisions for special classes (School drop out)
- Quality and quantity of teachers
  - Student –teachers ratio
  - Separate toilets for girls and boys
  - Safe drinking water facility
  - Number of school working days
  - Working our of teachers

- Zero tolerance against discrimination and harassment
- Ensuring all round development of children ( Knowledge, human potential and talent)
- Ensuring learning outcomes to minimize detention
- Monitoring compliance of RTE norms (SMC)

**అదేవిదంగా ఈ విషయాలను సభ్యులతో చర్చించాలి:-**

1. గ్రూపు సభ్యుల పిల్లలలో ఎంతమంది బడికి పోతున్నారు ?
2. బడికి పోని పిల్లలు ఎంతమంది ?
3. కేవలం ఆడపిల్లలను బడికి పంపకపోవడానికి గల కారణాలేమిటి?
4. ఆడపిల్లలు చేసే పనులు ఏమిటి ?



# అంశం: 2 ఆడపిల్లల చదువు యొక్క ప్రాముఖ్యత

ఊల్లో పిల్లలని ఏవిదంగా చదివిస్తున్నారు



**ఉద్దేశ్యం:** ఆడపిల్లల చదువుపై అవగాహన కల్పించడం

**ఆశించిన ఫలితం :** ప్రతి ఒక్కరు తమ ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించి వారిని ఉన్నత స్థాయిలో ఉంచుతారు.

**పద్ధతి :** మీనా లఘు చిత్ర ప్రదర్శన

**పరికరాలు:** టీవీ / ప్రొజెక్టర్ / సిడి



# The role of the community and parents to ensure RTE

- The Right of Children to Free and Compulsory Education (RTE) Act 2009 insists upon schools to constitute School Management Committees (SMCs) comprising local authority officials, parents, guardians and teachers. The SMCs shall form School Development Plans and monitor the utilization of government grants and the whole school environment.
- RTE also mandates the inclusion of 50 per cent women and parents of children from disadvantaged groups in SMCs. Such community participation will be crucial to ensuring a child friendly “whole school” environment through separate toilet facilities for girls and boys and adequate attention to health, water, sanitation and hygiene issues.

# How does RTE promote Child-Friendly Schools?

- All schools must comply with infrastructure and teacher norms for an effective learning environment. Two trained teachers will be provided for every sixty students at the primary level.
- Teachers are required to attend school regularly and punctually, complete curriculum instruction, assess learning abilities and hold regular parent-teacher meetings. The number of teachers shall be based on the number of students rather than by grade.
- The state shall ensure adequate support to teachers leading to improved learning outcomes of children. The community and civil society will have an important role to play in collaboration with the SMCs to ensure school quality with equity. The state will provide the policy framework and create an enabling environment to ensure RTE becomes a reality for every child.

## మీనా లఘు చిత్ర ప్రదర్శన / కేస్ స్టడీ చదివి ప్రశ్నలు అడగడం

మీనా తల్లి దండ్రులు, ఇద్దరు తమ్ముళ్ళు మరియు మిట్టు (మీనా యొక్క చిలక) తో కలిసి ఒక గ్రామంలో నివసిస్తూ ఉంటారు. అది విత్తనాలు నాటే కాలం. ఇంట్లో మీనా తండ్రి ఒక్కడే పని చేయడం వల్ల వచ్చిన డబ్బులు ఇంటి అవసరాలకే సరిపోతుంటాయి. కాబట్టి విత్తనాలు కొనడానికి డబ్బులు ఉండవు. అప్పుడు మీనా వాళ్ల అమ్మ నేను కూడా పనికి వెళ్తే ఈ సమస్య ఉండేది కాదు అంటూ, సమయానికి అత్తగారు కూడా ఇంటి దగ్గర లేరు కాబట్టి చిన్నబాబును చూసుకోవడానికి మీనాను బడికి మాన్పించి, ఇంటి దగ్గరే ఉంచాలి అని అనుకుంటారు. అప్పుడు మీనా నాకు చదువు అంటే చాలా ఇష్టం, నేను చదువుకుంటాను అని చెబుతుంది. అప్పుడు మీనా తండ్రి సరే చదువుకుందువు గానీ అప్పు కోసం వడ్డీవ్యాపారి దగ్గరకు వెళుతుంటే మీనా కూడా తండ్రితో పాటు వెళుతుంది. అప్పుడు ఆ వడ్డీవ్యాపారి రూ. 800/- విలువ గల విత్తనాలు ఇస్తూ, అప్పు పుస్తకంలో మాత్రం రూ. 1800/- లు అని రాసి మీనా తండ్రితో వేలిముద్ర వేయుమనగా అప్పు పుస్తకాన్ని గమనించిన మీనా రూ. 800/- లకు బదులుగా రూ. 1800/- లు రాసి ఉంది అనగానే వడ్డీవ్యాపారి తప్పించుకునేందుకు నా కళ్ళు ఈ మధ్య సరిగా కనిపించడం లేదు అంటూ మీనా చదువుకుంటున్నట్లుందే అంటూ అప్పు పుస్తకాన్ని సరి చేసి మీనా తండ్రితో వేలిముద్ర వేయించుకుంటాడు. అప్పుడు తండ్రి తన కూతురు మీనా చదువుతో పడమే కాదు క్లాసులో చాలా చురుకైన అమ్మాయి నా కూతురు అని వడ్డీ వ్యాపారికి చెప్పి విత్తనాల సంచి భుజాన వేసుకొని మీనాతో తీసుకున్న అప్పును తొందరగా తీర్చాలి లేదంటే మీ అమ్మను పనికి పంపించాల్సి వస్తుంది అని అంటాడు. అపుడు మీనా అమ్మ పనికి వెళితే నేను స్కూలు మానేయాలా అని తండ్రిని ప్రశ్నిస్తుంది. అపుడు తండ్రి అలాంటి పరిస్థితి రాకుండా చూసుకుందాం అని అంటాడు.



మరునాడు స్కూలుకు వెళ్ళిన మీనా తరగతి గదిలో దిగులుతో ఏడుస్తూ కనిపించడంతో టీచర్ విషయం తెలుసుకొని మీనా తల్లి దండ్రులను కలిసి, ఆదాయం సంపాదించడానికి బయటకే వెళ్లనక్కరలేదు. ఇంట్లోనే ఉంటూ బ్యాంకు లోన్ సహాయంతో  ఆదాయం సంపాదించవచ్చు అని మీనా టీచర్ సలహా ఇచ్చింది. మీనా, తల్లి దండ్రులు, తమ్ముడు ఆలోచించి బ్యాంక్ లోన్ తీసుకొని ఒక ఆవు మరియు సైకిల్ కొనుగోలు చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆవు ద్వారా వచ్చే పాలను సైకిలు మీద తీసుకువెళ్ళి పట్నంలో అమ్ముతూ అదనపు ఆదాయం సంపాదిస్తూ ఉంటారు.

ఒకరోజు వడ్డీవ్యాపారి విత్తనాల కొరకు ఇచ్చిన అప్పు తీర్చమని మీనా ఇంటికి వచ్చి అడుగుతారు. ఆ సమయంలో మీనా సైకిల్ తొక్కుతూ కనిపించగానే మీనా సైకిల్ కూడా తొక్కుతుందే అని అనగానే మా అమ్మ కూడా పాలు అమ్మి డబ్బులు సంపాదిస్తుంది అనగానే వడ్డీవ్యాపారి డబ్బు సంపాదించడం ఆడవాళ్ళ పనికాదు అని వెటకారంగా అంటారు. వెంటనే మిట్టు (మీనా చిలక) అది నీ పని కూడా కాదు అని అంటుంది. వడ్డీవ్యాపారి ఈ నెలాఖరున సూర్యుడు అస్తమించే లోపల నా బాకీ డబ్బులు తీర్చేయాలి లేదంటే నీ ఆవును, లేగదూడను మరియు చిలకను తీసుకెళతాను అని అంటారు.

అప్పు గడువు నాటికి మీనా తండ్రి జ్వరంతో బాధపడుతూ ఉంటారు. మీనా రాసిన లెక్కల సహాయంతో పాలు అమ్మగా ఎన్ని డబ్బులు సమకూరినయో తెలుసుకుంటారు. ఇంట్లో అప్పు తీర్చడానికి సరిపడ డబ్బులు ఉండవు. పట్నం వెళ్ళి పాల డబ్బులు తేవడానికి కూడా మీనా తండ్రికి ఓపిక ఉండదు. అది గమనించిన మీనా, తన తమ్ముడు మరియు మిట్టు (చిలక) కలిసి సైకిల్ మీద పట్నం వెళ్ళి పాలు అమ్మిన డబ్బులు వసూలు చేసుకొని తిరిగి వస్తుంటే మీనా, తన తమ్ముడు సైకిల్ పై నుండి క్రింద పడిపోతారు. వడ్డీ వ్యాపారి ఇచ్చిన సూర్యాస్తమయం అవుతూ ఉండడం గమనించిన మీనా డబ్బుల సంచిని మిట్టు (చిలక) ముక్కుకు పట్టించి ఇది అమ్మకు అందజేయి అని పంపిస్తుంది.



వడ్డీ వ్యాపారి ఈ లోగా అప్పుకు, లేగ దూడను తాడుతో లాక్కొని తీసుకెళ్లబోతాడు. ఇంతలో మిట్టు (చిలక) డబ్బు సంచిని మీనా వాళ్ళ అమ్మ చేతిలో పెట్టడంతో వడ్డీ వ్యాపారి ఆ డబ్బు సంచిని తీసుకొని ఇక్కడ నాకేం పని అని అనుకుంటూ వెళ్ళిపోతాడు.

**ప్రశ్నలు:**

**లఘు చిత్రం చూపించిన తర్వాత / కేస్ స్టడీ చెప్పిన తర్వాత సభ్యులను ఈ క్రింద తెలిపిన ప్రశ్నలు అడగాలి.**

1. వడ్డీ వ్యాపారి దగ్గరకు విత్తనాలకు వెళ్ళినప్పుడు మీనా గమనించిన విషయాలు ఏమిటి? ఎలా గమనించగలిగింది ?
2. మీనాను స్కూలు ఎందుకు మాన్పించాలనుకున్నారు ?
3. మీనా స్కూలు మానకుండా టీచర్ ఎలాంటి సలహా ఇచ్చింది ?
4. కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఏమిటి ?
5. చదువుకోవడం వలన లాభాలు ఏమిటి ?

**జవాబులు :**

1. వడ్డీ వ్యాపారి అప్పు పుస్తకంలో విత్తనాల ఖరీదు రూ. 800/- లకు బదులుగా రూ. 1800/- లు రాయడం గమనించింది. ఎందుకంటే మీనా స్కూలుకు వెళ్ళి చదువుకుంటుంది.
2. మీనా తండ్రి ఒక్కడే పని చేయడం వల్ల ఇల్లు గడవడం లేదు కాబట్టి మీనా తల్లి పనికి వెళితే మీనా బడి మానేసి చిన్న తమ్ముడిని చూసుకోవాలని
3. బయటకు వెళ్ళి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ పని చేసుకునేందుకు బ్యాంకు లోన్ గురించి చెప్పింది.
4. బ్యాంకు లోన్ సహాయంతో ఒక ఆవును, ఒక సైకిల్ తెచ్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.
5. ఇతరుల నుండి మోసపోకుండా ప్రశ్నించే తత్వం, ధైర్యం వచ్చాయి.

## ముగింపు :

బేటీ బచావో బేటీ పడావో అనే నినాదం మరియు ఈ క్రింది ప్రతిజ్ఞ సభ్యులందరితో చేయించాలి.

- మా కుటుంబంలోని అందరు బాలికలను తప్పక చదివిస్తాం.
- వారి పట్ల సమాజంలో ఉన్న వివక్షను దూరం చేస్తాం
- స్వంతంగా నిర్ణయాలు తీసుకోవటానికి ప్రోత్సహిస్తాం.
- కుటుంబానికి మరియు సమాజానికి ఆదర్శంగా ఉండటాన్ని నేర్పిస్తాం.

ఈనాడు
epaper.eenadu.net



చెల్పూరు ఎస్సీ కాలనీలో ఓ వ్యక్తికి అక్షరాలు ఎలా రాయాలో చెబుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్లు

# అక్షరాభ్యాసం

చెల్పూరు, (గణపురం), న్యూస్‌టుడే: సంపూర్ణ అక్షరాస్యత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపునకు స్పందించి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆదివారం ఈచ్ వన్ టీచ్ వన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గణపురం మండలం చెల్పూరులోని ఎస్సీకాలనీకి వెళ్లి పలువురితో మాట్లాడారు. మీరు చదువుకున్నారా అని ప్రశ్నించారు. తమను తల్లిదండ్రులు చదివించలేదని, దీనికి ఇప్పుడు బాధపడుతున్నట్లు కలెక్టర్‌కు కొందరు వివరించారు. పిల్లలను మాత్రం పాఠశాలలకు పంపిస్తున్నామని చెప్పారు. మీరు కూడా చదువుకోవాలని, అక్షరాలు నేర్చుకోవడానికి వయసుతో పనిలేదని చెబుతూ కలెక్టర్.. పలకపై 'అ.. ఆ.. రాసి ఓ వ్యక్తితో దిద్దించారు. రోజూ రాస్తుంటే చదువు వస్తుందన్నారు.

Date : 06/01/2020 EditionName : TELANGANA PageNo : Page 02

Thank You

